# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 14
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
సెప్టెంబర్ 23, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

## మోడల్ సిటీగా వరంగల్

నగరంపై సీఎం ప్రత్యేక దృష్టి

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



8లో..

## ప్రజావాణికి అధిక ప్రాధాన్యం

త్వరితగతిన సమస్యల పరిష్కారం

కలెక్టర్లు పి.ప్రావీణ్య, సత్య శారద



2లో..

## 18 రోజుల్లోనే 4 కోట్ల సభ్యత్వాలు

బీజేపీని ఆదరిస్తున్న ప్రజలు

బీజేపీ సంయుక్త మోర్చా ప్రముఖ్ డాక్టర్ వన్నాల వెంకట రమణ



వివరాలు2లో..

# తిప్పలు తప్పేదెప్పుడు





పూర్తయిన నయీం నగర్ పెద్దమోరీ బ్రిడ్జి పనులు

అయినా బస్సులను నో ఎంట్రీ

కేవలం టూ, ఫోర్ వీలర్స్ కే అనుమతులు

సీఎం అపాయింట్ మెంట్ కోసం నేతల ఎదురుచూపులు

ఇబ్బందులు పడుతున్న జనం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పాటుపడాల్సింది పోయి ప్రజలకే సమస్యలు తీసుకువచ్చేలా ఉంది ఈ సమస్యను చూస్తుంటే. ఇంతకు సమస్య ఏంటీ.. ఎక్కడని అనుకుంటే అది ఎక్కడో కాదు.. మన హనుమకొండ సిటీ నడి బొడ్డున నెలకొన్న సమస్య.. నిర్మాణం కాకముందు ఇది సమస్య.. ఇప్పుడు నిర్మాణం పూర్తయింది సమస్య కానే కాదు కానీ.. స్థానిక ఆఫీసర్ల, ప్రజా ప్రతినిధుల ఆలోచన మూలాన సమస్యగా మారింది. ఇంతకీ ఆ సమస్య ఏమిటంటే.. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి వారం పది రోజులు గడుస్తుండగా కేవలం టు, ఫోర్ వీలర్ లే నడుస్తుండగా బస్సులకు స్థానిక ఆఫీసర్లు అడ్డు చెబుతున్నారు.. అదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. - వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి



8లో..

## జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇప్పించండి

- ఎమ్మెల్యేకు ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ వినతి
- సానుకూలంగా స్పందించిన నాయిని



8లో..

## జీవో 510 ని అందరికీ వర్తింప చేయాలి

4 వేల మందికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం

ఎమ్మెల్సీ కోదండరాంకు ఎన్ హెచ్ఎం ఉద్యోగుల వినతి

# తిప్పలు తప్పేదెప్పుడు ?



- పూర్తయిన నయీం నగర్ పెద్దమోరీ బ్రిడ్జి పనులు
- అయినా బస్సులను నో ఎంట్రీ
- కేవలం టూ, ఫోర్ వీలర్స్ కే అనుమతులు
- సీఎం అపాయింట్ మెంట్ కోసం నేతల
- ఎదురుచూపులు
- ఇబ్బందులు పడుతున్న జనం

**వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పాటుపడాల్సింది పోయి ప్రజలకే సమస్యలు తీసుకువచ్చేలా ఉంది ఈ సమస్యను చూస్తుంటే. ఇంతకు సమస్య ఏంటీ.. ఎక్కడని అనుకుంటే అది ఎక్కడో కాదు.. మన హనుమకొండ సిటీ నడి బొడ్డున నెలకొన్న సమస్య.. నిర్మాణం కాకముందు ఇది సమస్య.. ఇపుడు నిర్మాణం పూరయింది సమస్య కానే కాదు కానీ.. స్థానిక ఆఫీసర్ల, ప్రజా ప్రతినిధుల ఆలోచన మూలాన సమస్యగా మారింది. ఇంతకీ ఆ సమస్య ఏమిటంటే.. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి వారం పది రోజులు గడుస్తుండగా కేవలం టు, ఫోర్ వీలర్ లే నడుస్తుండగా బస్సులకు స్థానిక ఆఫీసర్లు అడ్డు చెబుతున్నారు.. అదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

చాలా సంవత్సరాల క్రితం నయీంనగర్ పెద్ద మోరీ నిర్మాణం జరగగా విస్తీర్ణం చిన్నది కావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడేది. దీంతో కాంగ్రెస్ సర్కార్ వచ్చాక స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఏప్రిల్ 5న నయీంనగర్ పెద్దమోరీ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. 8.5 కోట్ల రూపాయలు స్మార్ట్ సిటీ ఫండ్ కింద నిధులు విడుదల కాగా, ఆ పనులతో కాంట్రాక్టర్ మే నెలలో పనులు ప్రారంభించగా మూడు నెలల్లో పనులు పూర్తి కావాల్సి ఉండగా ఆగస్టు నెల మొదటి వారంలో పనులు పూర్తయ్యాయి. అప్పటి వరకు ఈ ప్రధాన రహదారి వెంట పలు జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు, టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు వేరే రూట్ల నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా వాహనాలు పలు కూడళ్ల గుండా వెళ్తుండడంతో సిటీలో మునుపెన్నడూ లేనివిధంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో పాటు వాహనదారులు, సిటి జనం అనేక ఇబ్బందులు పడ్డారు.

## బస్సులకు అనుమతి లేదు..

తాజాగా పెద్ద మోరీ నిర్మాణం పనులు పూర్తైన ఆర్టీసీ బస్సులకు మాత్రం అనుమతులు లేకుండా పోయింది. ఎందుకంటారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బ్రిడ్జిని ప్రారంభించేందుకు స్థానిక లీడర్లు ప్రయత్నాలు చేస్తుండడంతో ఆర్టీసీ అధికారులు వీరికి వత్తాసు పలుకుతున్నారు. గత వారం రోజుల క్రితం పనులు పూర్తి అయినప్పటికీ కేవలం టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు మాత్రమే నడుస్తుండగా ఆర్టీసీ బస్సులు మాత్రం యధాతథంగా దారి మళ్లించే గమ్యాలకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

## అధికారుల తీరుపై మండిపాటు..

దీంతో ట్రాఫిక్ సమస్య అట్లనే ఉండిపోగా, ప్రయాణికులు నిత్యం అరిగోస పడుతున్నరు. ట్రాఫిక్ పోలీసులు సైతం ఆ దారి వెంట బస్సులను పోనివ్వకుండా అడ్డుకోవడంతో పాటు ఒకవేళ ఆ రూట్ వెంట వెళ్లేందుకు ఆర్టీసీ డ్రైవర్లు ప్రయత్నిస్తే వెనక్కు మళ్లించి మరీ పంపుతున్నారు. కాగా, ఈ సమస్యపై నగర ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు ఆర్టీసీ యంత్రాంగం పనితీరును తప్పుబడుతూ ఇదెక్కడి ఆలోచన అంటూ నిప్పులు చెరుగుతున్నారు. రోజు ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ఆర్టీసీ డ్రైవర్ల కష్టాలను చూసైనా ఆఫీసర్లు ఆలోచన మార్చుకోవాలని స్థానిక ప్రజల కోరుతున్నారు.

## సీఎం పర్యటన రద్దు..

నయాంనగర్ పెద్ద మోరీని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ నెల 9న సన్నాహాలు చేశారు. అయితే ఈ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలతో రద్దైంది. దీంతో ఈ పెద్ద మోరీ మీదుగా తాత్కాలికంగా ద్విచక్రవాహనాలు, ఫోర్ వీలర్స్ ప్రయాణించేలా కొంత వెసులు బాటు కల్పించారు. కానీ, బ్రిడ్జి ప్రారంభోత్సవం అయ్యే వరకు బస్సులను, ఆటోలకు మాత్రం అనుమతి ఇవ్వలేదు. దీనికి తోడు రోజు రోజుకు వంతెన ప్రారంభోత్సవం ఆలస్యమవుతుండటంతో స్థానిక ప్రజలలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ దారి గుండా ప్రధానంగా హనుమకొడ –కరీంనగర్, నిజామాబాద్, వేములవాడ, సిరిసిల్ల, పెద్దపల్లి, సిద్ధిపేట తదిరల పట్టణాలకు వెళ్లే బస్సులు నిత్యం నడిచేవి. బస్సులకు అనుమతి లేకపోవడంతో గత ఏడాది కాలంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న వారు వంతెన నిర్మాణం పూర్తైన బస్సులకు అనుమతిని ఇవ్వకపోవడంపై మండిపడుతున్నారు. బస్సులకు అనుమతినిచ్చి తర్వాత సీఎంతో ప్రారంభోత్సవం చేసుకోవచ్చు కదా అని ప్రశ్నిస్తున్నారు.






# మోడల్ సిటీగా వరంగల్

- నగరంపై సీఎం ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వచ్చే ఎన్నికలలోపు వరంగల్ ను మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన అన్ని చర్యలను చేపడుతున్నట్లు ఆమె ప్రకటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని క్రిస్టల్ గార్డెన్ లో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఖిలా వరంగల్, వరంగల్ మండలాల పరిధిలోని 454 మంది లబ్దిదారులకు రూ.3.98 కోట్ల విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొండా సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో వరంగల్ ను అన్ని రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# 18 రోజుల్లోనే 4 కోట్ల సభ్యత్వాలు

- బీజేపీని ఆదరిస్తున్న ప్రజలు
- బీజేపీ సంయుక్త మోర్చా ప్రముఖ్ డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన 18 రోజుల్లోనే 4 కోట్ల సభ్యత్వాలు నమోదు చేసుకొని రికార్డు సృష్టించిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంయుక్త మోర్చా ప్రముఖ్ డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ లో సోమవారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళలకు స్వర్ణయుగం రాబోతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పించనుందని వన్నాల వెంకటరమణ తెలిపారు. అంతేకాకుండా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మహిళలకు పెద్దపీట వేయనుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. దేశ ప్రగతిని చూసి ప్రజలు బీజేపీ వైపు ఆసక్తి కనబర్చుతున్నారని వన్నాల వెంకటరమణ పేర్కొన్నారు. అందులో భాగంగానే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డు సృష్టిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప, 32వ డివిజన్ అధ్యక్షులు వంచనగిరి రాజ్ కుమార్, 116వ బూత్ అధ్యక్షులు సామల భాను చందర్, 32వ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఐతం స్వరూప, నాయకులు వంచనగిరి సాకేత్, బుదారపు అరవింద్, సామల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



**వరంగల్ వాయిస్, సంగెం :** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండలం పెద్దతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుగులోతు భిక్షపతి ఆధ్వర్యంలో సుమారు 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం సంగెం మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి సమక్షంలో హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. కొత్త పాత తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం చాటుకున్న పవన్ కుమార్



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల కేంద్రానికి చెందిన నామాల పవన్ కుమార్ 11వ సారి రక్త దానం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న పవన్ కుమార్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ప్రతిసారి తన వంతు సామాజిక సహాయంగా ముందుకు వస్తుంటాడు. ఈ క్రమంలో తన మిత్రుడు రాజు నాయక్ సూచన మేరకు కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న మహిళకు తన మిత్రుడు ఆకాష్ తో కలిసి రక్తదానం చేశారు. ఇతర సేవా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనే పవన్ కుమార్ ప్రతి ఒక్కరూ అవసరాన్ని బట్టి రక్త దాన కార్యక్రమం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవన్ చేసే సామాజిక కార్యక్రమాలకు బంధుమిత్రుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను, కళాశాలలో సమస్యలను పరిశీలించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుటకు పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, ప్రజాప్రతినిధులతో సమస్యలపై చర్చించారు. మైస శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, జెర్రిపోతుల వెంకన్న, మంగళంపెల్లి కన్నా, బోనగిరి గంగాధర్, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, పలిమేల, మహాముత్తారం, మల్హర్ మండలాలలో గల మద్యం దుకాణాలు సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయించడమే కాకుండా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ సామాన్యుల రక్త మాంసాలను పీల్చిపిప్పి చేస్తున్నారని కాటారం మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రామిల్ల రాజబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజావాణిలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ వైన్స్, శ్రీనివాస వైన్స్ పేరిట రెండు దుకాణాలను ఒకే చోట ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా దుకాణ యజమానులు వ్యవహరిస్తున్నప్పటికి, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. తెలంగాణ వైన్స్ రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తుండగా, పక్కనే ఏర్పాటుచేసిన శ్రీనివాస వైన్స్ లో బెల్ట్ షాపులకు అమ్మకాలు కొనసాగిస్తూ, స్టిక్కరింగ్ వేసి బాహాటంగానే ఆటోలలో అమ్మకాలు చేపట్టడం జరుగుతున్నా, చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మండలంలోని మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు దర్జాగా అదనంగా 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు అమ్మకాలు కొనసాగించడం వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. తాజాగా, కాళేశ్వరం మద్యం దుకాణాలలో కల్తీ జరిగి అపరిశుభ్రమైన బీర్లు అమ్మకాలు చేశారని, బాధితులు అక్కడి దుకాణ యజమానులతో మొరపెట్టుకున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులలో చలనం రాకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి మద్యం దుకాణాల అక్రమాలు అరికట్టాలని రామిల్ల రాజబాబు కోరారు. బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఆమ్యామ్యాలకు ఆశపడి అధికారులు చూసి చూడనట్టు ఉండటం వల్ల, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నాయన్నారు. నాణ్యమైన సరుకు అందుబాటులో ఉంచాలని, సామాన్యులు దినసరి కూలీలు తాగే ఓసీ, ఐబీ బ్రాండ్ విస్కీలను అందుబాటులో ఉంచాలని రామిల్ల రాజబాబు జిల్లా కలెక్టర్ కు విన్నవించిన వినతి పత్రంలో కోరారు.

## అమెరికాలో బర్త్ డే.. డోర్నకల్‌లో కేక్

### విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించిన చిన్నారి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అమెరికాలో స్థిరపడ్డ వరంగల్ సగరానికి చెందిన గంద్ర ప్రతిమ శ్రీకాంత్ దంపతులు కుమారుడు అథర్వ్ మూడవ పుట్టిన రోజులు సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనాలు సోమవారం అందించారు. డోర్నకల్ మండలం కన్నెగుండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో కోయిల రాజేశ్వర్ ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అథర్వ్ పుట్టిన రోజున విద్యార్థులకు రుచికర భోజనం అందించాలని తల్లిదండ్రులు సంకల్పించటంతో పాఠశాలకు చెందిన దాదాపు 150 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, మాధవరావు, శ్రీను, రామకృష్ణ వెంకన్న, లోకేందర్, రామ్మూర్తి, వెంకట్ రాం నరసయ్య, దస్తగిరి, వాణి శ్రీ,నాగవల్లి, రాజేశ్వరి ఉరియాలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్ల గ్రామంలోప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ పరకాల నియోజకవర్గం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ లో వచ్చే విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్లు డా.విజయ చందర్ రెడ్డి, డా. కాళీ ప్రసాద్, హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జి.కిషన్ రావు, డా.మొహమ్మద్ తహర్ మసూద్, భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యాదగిరిరావు, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు డెంగు నవీన్, నన్నబోయిన శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, మాందాటి శ్రీకాంత్, పోచాలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సీఓ ఆఫీస్ ముట్టడి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీఓ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం నేతలు సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట బైఠాయించిన ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం నాయకులు ధర్నా చేశారు. మంత్రి సీతక్క ప్రమేయంతో ములుగు జిల్లాకు తరలించాలనే కుట్ర జరుగుతుందని, దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోనే 16 గురుకులాలు ఉన్నాయి. ములుగు జిల్లాలో కేవలం 10 మాత్రమే ఉన్నాయని, పైగా ఇది మహబూబాబాద్ పార్లమెంటు కేంద్రం మహబూబాబాద్ జిల్లా నుంచి తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తక్షణమే స్పందించాలని కోరారు. గిరిజన శాఖకు తక్షణమే గిరిజన మంత్రిని కేటాయించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న ఆర్సీఓ కార్యాలయం ములుగు జిల్లాకు తరలించాలని కొంత మంది ప్రభుత్వ అధికారులు మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని, తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఇప్పటికే ఐటీడీఏ ఆఫీసు ములుగు దగ్గర్లోని ఏటూరునాగారం లో ఉందని, మళ్లీ ఆర్సీఓ ఆఫీసును ములుగు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమే అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కచ్చితంగా ఉండాల్సిందే అని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం నేతలు చందు, తరుణ్, అన్వేష్, వినయ్, నితిన్, అరుణ్, ప్రసాద్, కళ్యాణ్, సునీల్, సాగర్, సిద్ధార్థ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సీసీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పులిగిల్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ డీఎఫ్ నిధుల నుంచి విడుదలైన రూ.15 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలందరికీ సమక్షంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందన్నారు. గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలలు నేడు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి దక్కే విధంగా చేసే బాధ్యత నాది అన్నారు. అలాగే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో రైతులందరికీ రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలీలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ,పాలకుర్తి మండల, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, వేటా ఫౌండర్ హనూమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కలిసి పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం వద్ద ఈ నెల 27 నాడు జరుగు జయంత్యుత్సవ సభ కు హాజరు కావలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, వేటా ఫౌండర్ హనూమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, దేశంలోనే మూడో ఐఐహెచ్ టీ సంస్థను తెలంగాణలో స్థాపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ చేనేత, పద్మశాలీలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి, పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి కూరపాటి సుదర్శన్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా పోపా సహాయ కార్యదర్శి జర్నలిస్ట్ చిదురాల ఎల్లయ్య, మాజీ సర్పంచులు మాచర్ల పుల్లయ్య, పోగు శ్రీనివాస్, చిలుకమారి ఉప్పలయ్య, కామారపు సునీల్, చిలుకమారి సోమేశ్వర్, పోగు చిరంజీవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబనికి చేయూత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** బాల్యంలో కలిసి చదువుకున్న స్నేహితుడు కుటుంబానికి స్నేహితులంతా బాసటగా నిలిచారు.సోమవారం రఘునాథపల్లి మండలం మండెలగూడెం గ్రామానికి చెందిన గాదె నర్సింగం మరణించందడంతో అతని కుటుంబానికి అండగా ఉండేదుకు ఖిలాషాపురం ఎస్సెస్సీ 1996-96 బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు ముందుకు వచ్చారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు అందరూ కలిసి రూ. 80,000 సేకరించి మృతుడి కూతురు గాదె రవళి పేరు మీద సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఫిక్స్ డిపాజిట్ పోస్ట్ ఆఫీస్లలో చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులకు ఎస్సెస్సీ 1996-97 విద్యార్థిని-విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ముందుండి నడిపించిన పెండ్లి వెంకటరెడ్డి, రాజశ్రీ కి వారి మిత్ర బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి



**వరంగల్ వాయిస్, కాటారం :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డీటీఎఫ్ కాటారం మండల కమిటీ అధ్యక్షుడు పి.రాజేశం ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో పెండింగ్ డీఏల కోసం ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన విద్యా వలంటీర్లను నియమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలోనే పేర్కొన్న విధంగా హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో అసౌకర్యాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, రాజునాయక్, సంజీవరెడ్డి, మోహన్, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

# గుట్కా,అంబర్ అమ్మకాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



**వరంగల్ వాయిస్, జనగాం :** నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధించిన సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు వరంగల్ కమిషనరేట్ ప్రాంతంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కమిషనరేట్ అంతటా నిఘా ఉంచి, జనగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 8,36,920 విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను తన ఇంట్లో డంప్ చేసి స్థానిక దుకాణాలకు విక్రయించేందుకు కారులో తీసుకువెళ్తున్నట్లుగా ఒప్పుకొన్న నిందితుడు రాజస్థాన్ కు చెందిన గమన రామ్ ఒప్పుకోగా, అతన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్థానిక జనగాం పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీధర్, సబ్-ఇన్స్పెక్టర్ వి.దిలీప్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అభినందించారు.

# సంపూర్ణ పోషకాహారంపై అవగాహన కల్పించాలి




**వరంగల్ వాయిస్, ములుగు :** తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిల్లల పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా జిల్లా స్థాయిలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకహారం (ఎస్ఎస్ఎఫ్ పీ) పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖలకు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోషణ లోపంతో ఉన్న పిల్లలు (సామ్ అండ్ మామ్)ను నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మహిళా అభివృద్ధి శాఖ లు, రెండు శాఖలు కలిసికట్టుగా పనిచేసి (5)ఐదు సంవత్సరాలు పిల్లల అతి తీవ్ర, తీవ్ర పోషకాహార లోపం, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని రెండు శాఖల అధికారులకు ఆదేశించారు.పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి పోషకాహారంపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి స్టేట్ న్యూట్రిషన్ కన్సల్టెంట్ నరసింహ రావు పిల్లల పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా పోశాకాహార లోపంతో ఉన్న పిల్లల ను గుర్తించి వారిని ఎస్ఎస్ ఎఫ్ పీ కార్యక్రమంలో భాగం చేసి వారికి అందించాల్సిన పోషకాహర చికిత్సను వివరించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కోఆర్డినేట్ చేసుకొని పిల్లల గ్రోత్ మానిటరింగ్ కోసం పిల్లల జాబితాను తయారు చేసుకోవాలన్నారు. అలాగే ఆరోగ్య తనిఖీలు, రిఫర్ వారి జాబితాను తయారు చేయాలని, అటు తరువాత డిశ్చార్జ్ అయిన పిల్లలను ఆరు నెలల వరకు ఫాలో అప్ చేయడానికి హెల్త్ సూపర్వైజర్లు తగిన మద్దతు అందించాలని తెలిపారు. అతి తీవ్రత, తీవ్ర లోప పోషణ, బరువు తక్కువగా ఉన్న పిల్లల జాబితాను న్యూట్రిషన్, హెల్త్ ట్రాకింగ్ సిస్టం నందు డేటాను నమోదు చేయాలని అట్టీ వారిపై రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రెగ్యులర్ గా రివ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంచార్జి డీడబ్ల్యూఓ శిరీష, డీఎంహెచ్ఓ అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్, సీడీపీఓలు ప్రేమలత, ముత్తమ్మ, మెడికల్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్ వైజర్స్, ఎంఎల్ హెచ్ పీలు, సూపర్ వైజర్లు, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప గొల్లాల గుడి సందర్శన..

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివృద్ధి పనులలో వేగం పెంచి , ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో విక సించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అధికారి మల్లేశం, ఇర్రిగేషన్ డీఈ రవీందర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ రాజు, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులు, మైనర్ డ్రైవింగ్ కేసులలో దొరికి మీ వాహనం సీజ్ చేయబడితే ఈ నెల 28 వరకు వరంగల్ సెకండ్ క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుందని వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. కాబట్టి, మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గానీ ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడుతుందని సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 28 తేది వరకు నిర్వహించే లోక్ అదాలత్ కు డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్ తీసుకురావాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు ఆధార్ కార్డ్, మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలని సూచించారు. అలాగే మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు బర్త్ సర్టిఫికెట్ లేక టెన్త్ మెమో మొదలైనవి తీసుకుని రావాలన్నారు. ఈ "లోక్ దాలత్" లో తక్కువ జరిమానా తో క్లోజ్ చేసుకోవచ్చుని, కాబట్టి ఈ అవకాశాన్ని కేసులు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8712544346 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## బడిలో.. బాల్యం ఒడిలో



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** చిన్న నాటి నుంచి కలిసి మెలిసి చదువుకున్నారు. సరిగ్గా 28 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలోనే కలుసుకుని చిన్ననాటి స్మృతులు నేమరవేసుకున్నారు. అడారు, పాడారు, కొన్ని గంటల సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు పాఠాలు చేప్పిన గురువుల పాదాలకు నమస్కరించి భుజాన శాలువాలు వేసి సత్కరించారు. చదువుకున్న పాఠశాలకు తనవంతుగా సహాయం చేద్దామని సంకల్పించి గిఫ్టులను అందించారు. ఈ అపురూప సన్నివేశానికి డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణం వేదికైంది. 1996-97 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో పని చేస్తూ బిజీగా ఉన్న వారంతా ఒక్కచోటికి చేరి ఆనాటి మధురానుభూతులను నెమరేసుకున్నారు. చిన్ననాటి మిత్రులందరినీ కలిసి సోమవారం ఇలా కలిసుకోవడం తిరిగి బాల్యంలోకి వెళ్లినట్లు అనిపిస్తుందని, ఈ సమయంలో ఆ నాటి బడి జ్ఞాపకాలను గుర్తు చేసి మనస్సుకు హాయి నింపడం ఆనందంగా ఉందన్నారు. అప్పటి మా గురువులను కలుసుకొని అనుభూతిని ఆస్వాదించామని పూర్వి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులంతా వివిధ హెూదాలలో ఉన్నామంటే దానికి కారమణం ఉపాధ్యాయులేనని కోనియాడారు. విద్యార్థులు ఆలపించిన పాటలు నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన తేజావత్ శంకర్ పది కుర్చిలు, వాటర్ కూలర్ బహూమతిగా అందించారు. బొల్లం జనార్ధన్, నల్లబెల్లి రమేష్, జమాల్ పాషా, వెంకట్ రావు, జడ మోహన్ రావు, వీరస్వామి, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఆచార్య భద్రూనాయక్ సంస్మరణ సభ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమన్యాయం కోసం సామాజిక, ప్రజా ఉద్యమాలలో పాల్గొని పోరాటం చేసిన ఆచార్యులు, మార్గదర్శకులు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య జి. భద్రూనాయక్ సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని తెలుగు విశ్వవిద్యాలయం వరంగల్ జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం వరంగల్ ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో ఇటీవల మరణించిన ఆచార్య భద్రునాయక్ జీవిత విశేషాలు, ప్రజాసంఘాలతో కలిసి గిరిజన మహిళల సమస్యలపై చేసిన పోరాటం, భద్రునాయక్ సేవలను స్మరించుకుంటూ నిర్వహించే సభలో విద్యార్థులు, కవులు, సాహితీవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించాలని కోరారు.

## మాజీ డిప్యూటీ సీఎం ముందస్తు అరెస్టు

### బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ను అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దారుణమని, ఉద్యమకారులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడితే పతనం తప్పదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ లో గల గాంధీ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కారం కోసం వెళుతున్న బీఆర్ఎస్ బృందాన్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తరలించడం దారుణమైన సంఘటన అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు తరలివెళ్లి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

## చెస్ విజేత విద్యాధన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని కన్నా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-15 పోటీలలో మాస్టర్ జీ పాఠశాల విద్యార్థి గుర్రపు విద్యాధన్ గౌడ్ ఛాంపియన్ షిప్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలకు సుమారు వందమంది హాజరుకాగా 5 రౌండ్లు జరిగిన పోటీలలో ప్రత్యర్థుల పై చేయి సాధిస్తూ ఆ విద్యార్థి ఛాంపియన్ షిప్ సాధించాడు. ఈ సందర్భంగా చెస్ అకాడమీ డైరెక్టర్ కన్నా విద్యార్థిని సత్కరిస్తూ గొప్ప భవిష్యత్తు ఉందని ప్రోత్సహించడంతో పాటు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కొనియాడారు.

# ప్లాస్టిక్ వాడకు.. ప్రాణాలు తీయకు.!

### కాటారం పంచాయతీ వినూత్న ప్రచారం




**వరంగల్ వాయిస్, కాటారం :** స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రమైన కాటారం గ్రామపంచాయతీ వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తోంది. 17 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ రెండు వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ కార్యక్రమాల తీరు అందరినీ ఆకట్టుకుంటుంది. కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం గ్రామపంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ లు ఇరువురు కలిసి నిత్యం నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. దీంతో కాటారం గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హి కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సోమవారం గారేపల్లి పట్టణ ప్రధాన కూడలిలలో ఒక భూతం అవతారంలో నిలువెల్లా ప్లాస్టిక్ బాటిల్లను మెడలో వేసుకొని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకు ! ప్రాణాలు తీయకు !! అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వద్దు, చేతి సంచులు ముద్దు.. ప్లకార్డులను చేతబూని ప్రచారాన్ని నిర్వహించారు. ఇంతకు ముందు పలు దుకాణాలలో, చికెన్ సెంటర్లలో పాలిథిన్ కవర్లను నిషేధం విధిస్తూ నోటీసు బోర్డులను ప్రదర్శన చేశారు. నిబంధనలను అతిక్రమించిన ఎడల 500 నుంచి 2000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడంతో, ఇప్పటికే కాటారం మండలంలో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోయింది. కాటారం గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు ఇటు ప్రజలను, అటు అధికార యంత్రాంగాన్ని ఆకర్షిస్తున్నాయి. ప్రజల కోసం పాటుపడే అధికారులు ఇలాగే కలకాలం ఉండాలని గారేపల్లి ప్రజలు కోరుకుంటున్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ 1097ను సద్వినియోగం చేసుకోండి

### వైద్యాధికారి డాక్టర్ మౌనిక పిలుపు



**వరంగల్ వాయిస్, కాటారం :** ఆరోగ్య సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1097ను సద్వినియోగం చేసుకోవాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక, మహాదేవపూర్ ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దులపల్లి, కాటారం, గంట గూడెం గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలను కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు రోగాల పట్ల అవగాహన పెంచడంతో పాటు వారికి కావలసిన వైద్య సదుపాయాలను, చికిత్సలను అందిస్తున్నామని కాటారం ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాలలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్సలు మందు గుళికలు అందించారు. డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన విషయాలను సోదాహరణంగా వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ వివరించారు. ఈ శిబిరాలలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు ప్రియాంక, గీత, సీహెచ్ఓ నిర్మల, పీహెచ్ఎన్ అన్నపూర్ణ, ఏఎన్ఎంలు నాగరాణి, సునీత, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ లు కాపర్తి రాజు, సమ్మయ్య, ఆశా కార్యకర్తలు పార్వతి, కవిత, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని హసన్పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో నివాస స్థలాలు లేని కడు నిరుపేద దళిత కుటుంబాలు గత మూడు సంవత్సరాల నుంచి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 516లో సూమారుగా 70 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం నివాస స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు ప్రావీణ్యకు, ఆర్డీఓకు బాధిత దళిత కుటుంబాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు ప్రభుత్వ, పంచరాయి, ఇనాం అసైన్డ్ తదితర భూములను పంపిణీ చేసి ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. నిరుపేదలకు మద్దతుగా మాట తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూములకు హద్దులు నిర్ణయించాలని, భూ కబ్జాదారుల నుంచి భూములను కాపాడి భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్, నాయకులు దాసు, రాకేష్, మొగిలి, మధున, జ్యోతి, సంధ్య, లక్ష్మి, మమత, శ్యామల, శిరోమణి, సరోజన, ప్రభ, భారతమ్మ, రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ముందుండాలి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్ కుమారుడు కీర్తిశేషులు గజ్జెల వివేక్ 34వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని వారి జన్మదిన వేడుకలను వరంగల్ శివనగర్ లో గల డాన్ బాస్కో పిల్లల అనాథ ఆశ్రమంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా తన కుమారుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినప్పటికీ అతని జన్మదిన వేడుకలను అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన వస్తువులను తన కుమారుని జ్ఞాపకార్థం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, జిల్లా బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, మధు, శంకేశి రాజేష్, ఆనంద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, భరత్, మాడిశెట్టి శ్రీనివాస్, ఆనందరావు, కుమారస్వామి, భాను తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి

## యూనివర్సిటీ వీసీల నియామకం జరిగేదెప్పుడు?




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడంలో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీల్లో రోజురోజుకు విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేయకుండా విద్యారంగా అభివృద్ధి చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శివనగర్ లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం తమ్మెర భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలో సమస్యలు నిలయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, నిర్వీర్యానికి గురైందని మండిపడ్డారు. తెలంగాణలో మే 21న యూనివర్సిటీ వీసీల పదవీ కాలం పూర్తయితే 15 రోజుల్లో సెర్చ్ కమిటీ సమావేశాల ద్వారా వీసీల నియామకం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలు కావస్తున్న ఇంకా వీసీల నియామకం చేపట్టకపోవడమంటే ఉన్నత విద్యారంగా అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లడమేనని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్న ఎందుకు విద్యాశాఖలో ఇంత నిర్లక్ష్యం జరుగుతుందని ప్రశ్నించారు. యూనివర్సిటీ వీసీ కోసం దరఖాస్తులు చేసుకున్నారని అందులో ఒక్కరిని వీసీగా సెర్చ్ కమిటీ సమావేశం ద్వారా నియామకం చేయడానికి ఎందుకింత నిర్లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలను గత ప్రభుత్వంలో చాలా నిర్లక్ష్యం చేసిందని, బడ్జెట్ విషయంలో, కొత్త రెగ్యులర్ కోర్సుల విషయంలో, ఖాళీగా ఉన్న పోస్టుల మంజూరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖపై సమీక్ష చేసి విద్యారంగంలోని అన్ని విభాగాల్లో అన్ని విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల విడుదల చేయాలని కోరారు. పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీల నియామకాలను త్వరగా నియమించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి దిడ్డి పార్థసారధి, ల్యాదల్ల శరత్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అంజి, జిల్లా నాయకులు శివ కుమార్, అభిరామ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండా విజయలక్ష్మి దశ దినకర్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు దివంగత గుండా విజయలక్ష్మి విద్యార్థి లోకానికి అందించిన సేవలు ప్రశంసనీయమని వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి అన్నారు. ఈ నెల 14న శనివారం స్వర్గస్తులైన విజయలక్ష్మి దశదిన కార్యక్రమం సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవన్ లో జరిగింది. జీవించినంత కాలం అందరితో మన్ననలు పొందిన ఆమె ఆకస్మిక మరణం ప్రతి ఒక్కరిని కలిసి వేసిందన్నారు. భర్త గుండా వీరస్వామి, కుమారులు రవిచంద్ర, రామకృష్ణ, కూతురు గుడి మాధవికి కేశవమూర్తి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విజయలక్ష్మి దశదినకర్మకు హాజరైన వారంతా గుండా వీరస్వామి ఫ్యామిలీతో ఉన్న అనుబంధాన్ని నెమరేసుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయలక్ష్మి చిత్రపటానికి పుష్పగుచ్చాలు సమర్పించారు.

# రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన కేయూ విద్యార్థి నేతలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ను సోమవారం కేయూ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అంతర్జాతీయ క్రీడాకారుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఆలోజీ, అశోక్ నాయక్, నరేష్ నాయక్, తదితరులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం, సీఎం దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# అక్టోబర్ 14న పద్మశాలి ప్రతిభా పురస్కారాలు

## పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పద్మశాలి ప్రతిభా పురస్కారాలను అక్టోబర్ 14న వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు , పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ తెలిపారు .శివనగర్ వందన స్కూల్ లో సోమవారం స్కూల్ అధినేత ఆడెపు శ్యామ్ ను ఆహ్వానించిన సందర్భంగా పోపా ( పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) ప్రతినిధులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పద్మశాలి విద్యార్థుల ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు అవార్డులు ఎస్ఎస్ సీ, నీట్, ఐఐటీ, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పోపా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, రాష్ట్ర ప్రతినిధులు గోషికొండ సుధాకర్, ధర్మపురి రాజ గోవింద్, మాటేటి అశోక్ కుమార్, మెరుగు సుభాష్, పెద్దూరి పెద్దన్న, బైరి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి

## ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్



**వరంగల్ వాయిస్, పరకాల :** విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. సోమవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ అధ్యక్షతన, మెంటల్ హెల్త్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ పై, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా, ఏకాగ్రతను పాటిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి, మానసికంగా ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా, ఏకాగ్రతతో మానసికంగా దృఢంగా ఉండి, తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండీ సర్దార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల హక్కులకై ఛలో కలెక్టరేట్

## విజయవంతంగా ధర్నా, ర్యాలీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్ ) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద ధర్నా, వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ శారద దేవిని కలిసి కార్మికులకు జరుగుతున్న ఇబ్బందుల పట్ల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరించి వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం సరైంది కాదన్నారు. అదేవిధంగా వరంగల్ మహానగరంలో దాదాపుగా 20 లేబర్ అడ్డాలు ఉన్నాయి. అక్కడికి వివిధ గ్రామాల నుంచి వివిధ డివిజన్ లో నుంచి వేలాది మంది కార్మికులు రోజు వారీ పని కోసం వచ్చి పోతుంటారు. ఆ లేబర్ అడ్డాల దగ్గర కనీస సౌకర్యాలు లేక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదేగాక భవన నిర్మాణ అడ్డాల వద్ద షెల్టర్స్ లేక కార్మికులందరూ ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా ఈ మధ్యకాలంలో వలస కార్మికులు రావడం వల్ల స్థానికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. కాబట్టి, లేబర్ అడ్డాల వద్ద పర్మినెంట్ షెల్టర్స్ నిర్మించి టాల్ లెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా గుత్తేదారులు స్థానిక కార్మికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండో ప్రాధాన్యత వలస కార్మికులకు ఇవ్వాలని సూచించారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకొని పాత లేబర్ ఆఫీస్ వారికే ప్రభుత్వం వారు ఇచ్చేటట్టు చేయాలన్నారు. ప్రమాద బీమా కింద కార్మికుడు చనిపోతే ఆరు లక్షల ముప్పై వేలు ఉన్న దానిని ప్రభుత్వం కుదించి రూ.5 లక్షలకే పరిమితం చేయడం సరికాదని, పాత పద్ధతిలోనే ఆరు లక్షల ముప్పై వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సహజ మరణానికి లక్ష ముప్పై వేలు ఇవ్వాలన్నారు. శాశ్వత అంగవైకాలానికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మొగిలి, గజ్జ చందు, ఎండీ యాకుబ్ పాషా, జక్కుల మల్లేష్, అశోక్, వంగరి రాజు, నాయిని లక్ష్మి, సదురం గట్టమ్మ, పేర్ల సరిత, పూలమ్మ, ఆడుపా వీరాస్వామి, కలకోట్ల లత, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులపై కేసు కొట్టివేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులపై నమోదైన కోడ్ ఉల్లంఘన కేసును హనుమకొండ పీసీఆర్ కోర్టు సోమవారం కొట్టేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రహీం, శ్రీను, రంజిత్, స్వామి, సుధాకర్ లపై ఎన్నికల ప్రవర్తన, నియమావళిని ఉల్లంఘిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఏప్రిల్ లో నెలలో ప్రచారం చేశారనే ఆరోపణలపై హనుమకొండ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణకు రాగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్, వేణు పటేల్, లీగల్ సెల్ సభ్యుల వాదనల అనంతరం కేసును కొట్టి వేశారు. ఈ పార్టీ కార్యకర్తలు వారికి న్యాయ సహాయం అందించేలా కృషి చేసిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్కు, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.

# 'చిరు'కు గిన్నీస్ రికార్డ్సలో చోటు



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తనకు చోటు దక్కడంపై అభినందనలు తెలిపిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖులకు అగ్ర కథానాయకుడు చిరంజీవి ధన్యవాదాలు చెప్పారు. మోస్ట్ ప్రొలిఫిక్ ఫిల్మ్ స్టార్ ఇన్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ యాక్టర్, డ్యాన్సర్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నందుకు పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత, మెగాస్టార్ చిరంజీవికి నా హృదయపూర్వక అభినందనలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు గర్వించదగ్గ విషయం చంద్రబాబు పోస్ట్ పెట్టారు. దీనిపై చిరంజీవి స్పందించారు. మీ ఉదారమైన మాటలకు, అభినందనలకు ధన్యవాదాలు చంద్రబాబునాయుడు గారు అని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం చిరుకు అభినందనలు తెలిపారు. ఈ శుభసందర్భంలో వారికి నా అభినందనలు అని పోస్ట్ చేయగా..మీ హృదయపూర్వక అభినందనలకు థాంక్యూ సో మచ్ రేవంత్ రెడ్డి గారు అని సమాధానం ఇచ్చారు. 'చిరు కెరీర్‌లో ఇప్పటివరకూ 24,000 డ్యాన్స్ స్టెప్పులు వేసినట్లు ఇప్పుడే తెలుసుకున్నాను. అద్భుతమైన సినీ ప్రయాణమిది. మోస్ట్ ప్రొలిఫిక్ ఫిల్మ్ స్టార్ ఇన్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ యాక్టర్, డ్యాన్సర్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నందుకు కంగ్రాట్స్' అని రాజమౌళి ఎక్స్‌లో పోస్ట్ పెట్టగా.. థాంక్యూ డియర్ రాజమౌళి. వాస్తవంగా ఈ విషయం నాక్కూడా ఇప్పుడే తెలిసిందని పేర్కొన్నారు.

# హరిహర వీరమల్లుపై కీలక అప్‌డేట్

### మార్చి 28న విడుదల కానున్నట్లు ప్రకటన



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా దీనిని విడుదల చేయనున్నట్లు తెలిపింది. 'అన్‌స్టాపబుల్ ఫోర్స్, అన్‌బ్రేకబుల్ స్పిరిట్ మార్చి 28న విడుదల కానుంది' అని పేర్కొంది. దీనిపై పవన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు తాజాగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 7 గంటలకు విజయవాడలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో షూట్ మొదలైంది. ఈ విషయాన్నీ చిత్రనిర్మాణ సంస్థ తెల్పియజేసింది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఇక్కడ షూట్ చేయనున్నారని సమాచారం. పవన్‌తోపాటు కీలక నటీనటులు ఇందులో భాగం కానున్నారని తెలుస్తోంది.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది.



# కన్నప్ప నుంచి మారెమ్మ

మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప  సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడిరచే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహా భారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా  డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.






## ఆస్కార్‌కు లాపతా లేడీస్ ఎంపిక



బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ మాజీ సతీమణి కిరణ్‌రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్'  అరుదైన ఘనత సాధించింది. 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికైంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని అధికారికంగా తెలిపింది. స్పర్శ్ శ్రీవాత్సవ, నితాన్షి గోయెల్, ప్రతిభ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మన దేశం తరపున ఈ సినిమా ఆస్కార్‌కు కచ్చితంగా ఎంపికవుతుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కిరణ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. '2025లో ఆస్కార్ అవార్డుల్లో భారత్ తరపున అధికారిక ప్రవేశానికి 'లాపతా లేడీస్' అర్హత సాధిస్తుందని నాకు పూర్తి నమ్మకముంది. 2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా 'లాపతా లేడీస్'ని తెరకెక్కించారు. ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ నిర్మించారు. ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో గతేడాది ఈ చిత్రాన్ని ప్రదర్శించడం విశేషం.



# ప్రైవేట్ టీచర్లకు సత్కారం

## అవార్డులివ్వడం అభినందనీయం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం అభినందనీయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఉర్సుగుట్ట సమీపంలోని నాని గార్డెన్ లో ఆదివారం సాయంత్రం జిల్లాలోని 150 పాఠశాలలకు చెందిన 300 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రం, మెమొంటో, శాలువాతో సత్కరించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టులలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో ట్రస్మా నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. దేశ ప్రగతి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు గొప్పవని అన్నారు. ప్రతి ఏటా ఇదే విధంగా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు మంచి విద్యను అందించే విధంగా పాటుపడనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ రావు, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, సలహాదారులు ఎన్.నారాయణరెడ్డి, కె.భూపాల్ రావు, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కోశాధికారి డి.రామ్మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాసం సూర్యనారాయణ, ముఖ్య సలహాదారు కాసం చంద్రారెడ్డి, సలహాదారు రాంపల్లి రవి, రాష్ట్ర జిల్లా కమిటీ బాధ్యులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలికి ఎంపీ అండ

- మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజారోగ్య విభాగం అధికారులపై ఆగ్రహం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై రెండు కాళ్లు విరిగిపోయి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికురాలు రామంచ సమ్మక్కను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరామర్శించారు. పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందించాలంటూ ఎంజీఎం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన బల్దియా ప్రజారోగ్య విభాగం అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో భాగంగా ఇటీవల హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డు శుభ్రం చేస్తున్న బల్దియా పారిశుద్ధ్య కార్మికురాలు సమ్మక్కను కారు ఢీకొట్టిన సంఘటనలో రెండు కాళ్లు విరిగిన విషయం విధితమే. అయితే ఎంజీఎంలో చికిత్స పొందుతున్న రామంచ సమ్మక్కను కడియం కావ్య పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని, అందించిన చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలించారు. తను పూర్తిగా కోలకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందించాలంటూ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అయితే డాక్టర్ కడియం కావ్య ఎంజీఎం చేరుకున్నారన్న సమాచారం తెలుసుకుని ప్రజా ఆరోగ్య విభాగ అధికారులు అక్కడికి పరుగుపరుగున వచ్చారు. రెండు వారాలు గడుస్తున్నా పేషెంట్ కనీస పరిస్థితిని పట్టించుకోకపోవడంపై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ తో మాట్లాడిన ఎంపీ బాధితురాలికి అందాల్సిన బెనిఫిట్స్ ను సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం మందులు అందుబాటులో ఉన్నాయా లేదా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇతర మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య అవసరమైన మంజూరుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



# జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇప్పించండి

## ఎమ్మెల్యేకు ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ వినతి

## సానుకూలంగా స్పందించిన నాయిని

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు నాయిని రాజేందర్ రెడ్డికి సొసైటీ ఏర్పాటు నాటి నుంచి నేటి వరకు సొసైటీకి సంబంధించిన వివరాలను వివరించారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మునిపల్లిలో 10.33 గుంటల ఎకరాల స్థలాన్ని 200 మంది సభ్యులకు కేటాయించారు. జీవో కాపీలను ఉత్తర ప్రత్యుత్తరాలను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి విన్నవించడం జరిగింది. ఇళ్ల స్థలాల ప్రక్రియను మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయారిటీగా చేపట్టి అందజేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని రెండు సొసైటీలకు స్థలాలు అప్పగించే విషయంలో హెడ్ ఆన్ అకౌంట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన శాసనసభ్యుడు రాజేందర్ రెడ్డి 15 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పిన్నా శివకుమార్, కార్యదర్శి లెనిన్, అడ్వైజర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్ తో పాటు సీనియర్ పాత్రికేయులు సభ్యులు తోట సుధాకర్, శ్రీధర్ రెడ్డి, నాయకత్ సుభాష్, గడ్డం కేశమూర్తి, కంచ కుమారస్వామి, రాజేశ్వరరావు, సుభాష్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్ లో మేయర్ సుధారాణి

## నీటి సరఫరా పరిశీలన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బల్దియా పరిధి 22వ డివిజన్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిల్టర్ బెడ్ లోని సిబ్బంది హాజరు రిజిస్టర్, వాటర్ మానిటరింగ్ సెల్, హెయిర్ బ్లోయర్, ఫిల్టర్ మీడియా, సంప్, పంప్ హౌస్ లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలకు నీటి సరఫరా వేళలు పాటిస్తూ సక్రమంగా తాగునీరు అందే విధంగా ముఖ్యంగా రైల్వే గేట్ అవతలి ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ రంగారావు, రాజ్ కుమర్, ఏఈలు కృష్ణమూర్తి, హరి, ముజమ్మిల్, హబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 510 ని అందరికీ వర్తింప చేయాలి

## 4 వేల మందికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం

## ఎమ్మెల్సీ కోదండరాంకు ఎన్ హెచ్ఎం ఉద్యోగుల వినతి

**వరంగల్ వాయిస్, కేయూ :** రాష్ట్ర వ్యాప్తంగా 510 జీవోని అందరికీ వర్తింప చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని సెమినార్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన కోదండరాంను జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 510 జీవోను అందరికీ వర్తింప చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిన నాలుగు వేల మంది సిబ్బందికి వెంటనే న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, జార్ఖండ్, మణిపూర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసినందున మన రాష్ట్రంలో కూడా రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, యువనేత మురళి మోహన్, ఓశపాక సందీప్ కుమార్, నూకల అంజి, పృధ్వి రాజ్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధిక ప్రాధాన్యం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 139 వినతులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవీ గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### వరంగల్ లో..

ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలకు తొలుత ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య



శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు ఆర్డీవో కృష్ణ వేణి, డీఆర్డీఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కువగా రెవెన్యూ శాఖకు చెందినవి 66 ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.